33.

# త్యాగేనైకే అమృతత్వ మానశుః

ప్రేమస్వరూపులారా!

పరమార్థమునకుగాని, భవరోగ నివారణకుగాని, మోక్షప్రాప్తికిగాని భక్తియే ప్రధానమైన మార్గము. మానవ జీవితం చాల విలువైనది, ప్రాణం మరింత విలువైనది. కానీ మానవుడు ప్రాణమును కూడా లెక్కచేయక తన అభీష్టములను నెరవేర్చుకునే నిమిత్తమై పాటుపడుతున్నాడు. వైజ్ఞానికంగా, లౌకికంగా ఎంతో ప్రగతిని సాధించాడు గాని, నైతికంగా, ధార్మికంగా, ఆధ్యాత్మికంగా ముందుకు వెళ్ళటానికి ప్రయత్నించడం లేదు. దైవాన్ని పూర్తిగా విస్మరించి, ప్రకృతియే తనకు ప్రధానమైనదని విశ్వసిస్తున్నాడు. పోనీ, ఈ ప్రకృతి యొక్క ఆదేశాలను, ఆదర్శాలను తానేమైనా అనుసరిస్తున్నాడా? అదీ లేదు.

ఈ ప్రకృతి క్షణమైనను విశ్రాంతి లేక, ఎట్టి వాంఛలూ లేక తన కర్తవ్యాన్ని తాను నిర్వర్తిస్తూ, **'కర్తవ్యమ్ యోగముచ్యతే'** అని మానవునికి బోధిస్తున్నది. భూమి నిరంతరము తన చుట్టూ తాను తిరగడంచేత రాత్రింబవళ్ళు ఏర్పడుతున్నవి, సూర్యుని చుట్టూ కూడా తిరగడంచేత ఋతువులు ఏర్పడి తద్ద్వారా మానవులకు తిండితీర్థాదులు చేకూరుతున్నవి. ఈవిధంగా ప్రకృతి మానవులను పోషిస్తూ, రక్షిస్తూ ఎంతో ఆదర్శాన్ని అందిస్తున్నది. కారణమేమిటి? ఈ ప్రకృతి పరమాత్మయొక్క అంగము.

తల, చెవులు, ముక్కు, నోరు, కాళ్ళు, చేతులు ఇవన్నీ శరీరానికి అంగములుగా ఏర్పడినవి. ఇన్ని అంగములతో కూడిన ఈ మానవ శరీరం సమాజానికి అంగముగా ఏర్పడింది. దేనికోసం? **'శరీరమాద్యం ఖలు ధర్మసాధనం'**, సమాజాన్ని సేవించే నిమిత్తమై ఇది సమాజానికి అంగముగా ఏర్పడింది. ఈ సమాజం మానవత్వమునకు ఒక అంగముగా ఉన్నది. ఏమిటీ మానవత్వం? సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ మున్నగు విలువలతో కూడినదే మానవత్వం. ఈ మానవత్వం ప్రకృతికి అంగముగా ఉన్నది. ఈ ప్రకృతి పరమాత్మకు అంగముగా ఉండటంచేత పవిత్రమైన కర్మలను ఆచరిస్తున్నది. ఈ ప్రకృతి యొక్క సూత్రములను, ప్రబోధలను మానవుడు అనుసరిస్తే, అంతకు మించిన మోక్షం మరొకటి లేదు. కానీ ఈనాటి మానవుడు తన కర్తవ్యమేమిటి? తన

sri sathyasai vachanamrutam

గమ్యమేమిటి? అనే విషయాలను విస్మరిస్తున్నాడు.

**ఐకమత్యం వల్ల అధిక బలం**

సమాజమనగా కంటికి కనిపించే నేల కాదు, సజీవమైన మానవ సమూహమే సమాజము. సమాజంలో ఐకమత్యం అత్యవసరం. ఐకమత్యంచేత మానవుడు సాధించలేని కార్యము ఈ జగత్తునందు కానరాదు. పిల్లలందరికీ చక్కగా తెలుసు - aను aతోను, bను bతోను హెచ్చించి, రెండింటినీ కలిపితే అది $a^2 + b^2$ అవుతుంది. కానీ (a+b)ని (a+b)తో హెచ్చిస్తే అది $a^2 + b^2 + 2ab$ అవుతున్నది. ఇక్కడ 2ab అనే పదం అధికంగా రావడానికి కారణమేమిటి? a,bల కూడికయే. అనగా ఐకమత్యం వల్ల బలం అధికమైపోతుంది. ఎంతటి ఘనకార్యమునైనా ఐకమత్యంచేత సులభంగా సాధించవచ్చు. ఇట్టి ఐకమత్యమును సాధించే నిమిత్తమై విద్య తోడ్పడాలి. కానీ ఈనాటి విద్యార్థులు ఐకమత్యాన్ని పూర్తిగా విస్మరిస్తునారు, కేవలం ఉద్యోగమును, ధనార్జనను లక్ష్యంగా పెట్టుకొని విద్య నభ్యసిస్తున్నారు. విద్య విజ్ఞానంకోసం, కృషి కూటికోసమనే సత్యాన్ని విద్యార్థులు గుర్తించాలి.

**ఏకాత్మ భావము**

మహత్ పూర్వమైన దివ్యత్వాన్ని తాను తెలుసుకోలేకపోతున్నాడు మానవుడు. తన దివ్యత్వాన్ని తాను గుర్తించటమే మానవుని ప్రధాన లక్షణము. అయితే దివ్యత్వం ఏవిధంగా గుర్తించుటకు వీలవుతుంది. దీనికి అనేక సాధనలు సల్పుతున్నారు. సాధనలచేత లభించేది కాదు యిది. అర్థము చేసుకొని గుర్తించ వలసిన విషయము. అర్థము చేసుకొనక ఎన్ని విధముల సాధనలు చేసినప్పటికిని గుర్తించుటకు వీలుకాదు. గుర్తించటానికి వీలు కాని సాధనలు నిరుపయోగమై పోతుంటాయి. మానవత్వములో ఐకమత్యము అత్యవసరము. ఐకమత్యమును సాధించే నిమిత్తమే యీనాటి విద్యలు తోడ్పడుతున్నాయి. కానీ యీ విద్యల యొక్క పరిణామము కొంతవరకు దిగజారుతున్నాది. ఈనాటి చదివే విద్యార్థులందరు కేవలము ఉద్యోగము, ధనార్జన ఈ రెండింటి లక్ష్యముతో విద్య నభ్యసిస్తున్నారు. విద్య విజ్ఞానం కోసం. కృషి కూటికోసమనే సత్యాన్ని గుర్తించాలి. ఒకానొక సమయంలో కాళిదాసు పండిత సమావేశము జరిపాడు. కానీ ఈ పండిత సమావేశములో యిరువురు

srisathyasaivachanamrutam

పండితులు రాత్రింబవళ్ళు వాదోప వాదములు జరిపినప్పటికిని ఎవరు దిగినట్లుగా కనిపించలేదు. ఈ యిరువురు సమానంగానే వాదిస్తున్నారు. కాని యిది అంత్యమయ్యేదెప్పుడో అనే సందేహము కల్గి కాళిదాసు ఏమిచేశాడు? ఈ గురువు యొక్క శిష్యుని, ఆ గురువు యొక్క శిష్యుని యిరువురిని చేర్చి వాదోపవాదములు పెడదామన్నాడు. ఒక పండితుని శిష్యుణ్ణి ఒకవైపున పెట్టాడు. మరొక పండితుని శిష్యుణ్ణి యింకొకవైపు పెట్టాడు. వారిని వాదించమన్నారు. వారిలో ఎవరు గెలుతురో వారి గురువు గెలిచిన వాడౌతాడు. అనగా గురువుల యొక్క శక్తి సామర్థ్యములు శిష్యుల పరివర్తనపై ఆధారపడి ఉన్నాదనే సత్యాన్ని గుర్తింపచేసే నిమిత్తమై. ఆనాటి గురువుల యొక్క తత్వము ఆనాటి విద్యార్థులు అంత పవిత్రమైన భావముతో, నిర్మలమైన హృదయముతో, నిస్వార్థమైన కర్తవ్యముతో ఆచరిస్తూ వచ్చారు. ఆనాటి గురువులు కూడా అట్టి ఏకాత్మ భావము గలవారు. త్యాగభావముచేత విద్యార్థులకు విద్యను నేర్పేవారు. కానీ యీనాటి అధ్యాపకులయందు త్యాగము అనుకున్నంత ఆనందంగా మనకు కనిపించటం లేదు. కనుక సక్రమమైన మార్గములో విద్యార్థులను అభివృద్ధిపరచే పరిస్థితి తగ్గిపోయింది. విద్యార్థులను ఆదర్శ విద్యార్థులుగా తీర్చి దిద్దే అధ్యాపకులు యీనాడు అత్యవసరము.

## త్రికరణ శుద్ధి

పూర్వము నారాయణభట్టు చాలా భక్తి ప్రపత్తులతో స్వామి యొక్క ఆరాధన సలిపేవాడు. ఏ చిన్న కార్యము ప్రారంభించుటకు పూనుకున్నప్పటికి స్వామిని స్మరించి ఆ కార్యములో పాల్గొనేవాడు. అన్ని విషయములందు స్వామిని లక్ష్యమునందుంచుకొని తాను జీవిస్తూ వచ్చాడు. ఈ విద్యాభ్యాసము లోకమునకు ఆదర్శవంతముగా యివ్వాలని ఉద్దేశ్యము. కానీ తాను చేయలేక పోయాడు. విద్య సులభంగా నెరవేరేది కాదు. భవనాలు కావాలి, ధనం కావాలి. అధ్యాపకులకు జీతాలు యివ్వటానికి ధనం కావాలి. ధన నిమిత్తమై తాను అనేక శ్రమలకు ఓర్చుకున్నాడు. తాను ఎక్కడకు వెళ్ళినా తల్లి కూడా వెళ్ళేది. కుమారుడంటే అంత ప్రీతి ఆమెకు. తల్లి అంటే కుమారునిక్కూడా ప్రీతి. గౌరవ వాత్సల్యముతో కూడిన యీ యిరువురు ధన నిమిత్తమై అనేక ప్రాంతములకు ప్రయాణమై వెళ్లారు. కానీ అనుకున్నంత సాధించలేకపోయారు. ఈనాటి ప్రపంచమందు కూడా యీ

sri sathyasai vachanamrutam

త్యాగభావము కలిగిన వ్యక్తులు చాలా కరువైపోయారు. ఈ విద్యాభ్యాసము కొంతవరకు అభివృద్ధిగావించాలని అనేక అప్పులు చేసి తాను బాధపడుతూ వచ్చాడు. నేను ఒకనాడు పిల్చి 'నారాయణ భట్టు! మంచి పనికి ఎందుకు నీవు యోచన చేస్తావు. Good work is God work. మంచి పనులకు నీవు యింత విచారము చేయనక్కరలేదు. నేను చూచుకుంటాను. మంచి పని చేస్తున్నావు. నీకు స్వార్థము, స్వప్రయోజనం ఏమాత్రం లేదు. పరోపకార నిమిత్తమై ప్రపంచమునకు ఆచరింపచేసే ఆదర్శమే'. ఈ విధంగా నేను మాట యిచ్చిన తరువాత ప్రశాంతముగా జీవితము గడుపుతూ వచ్చాడు. కానీ కాల కర్మ కారణ కర్తవ్యాలు కలసివచ్చినప్పుడు దేహము వీడక తప్పదు. తాను ఆ దేహాన్ని విడిచినాడు. తదుపరి దీని బాధ్యత స్వామికి అప్పజెప్పాడు. అతను ఉండినప్పుడే అతను చేసిన అప్పులు తీర్చేశాను. తాను ప్రశాంతంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఆ పని చేశాను. దీని తరువాత మంచి అధ్యాపకులు, ఆదర్శము నిరూపించే ఆదర్శ workers అందులో ప్రవేశించారు. వీరందరు, అధ్యాపకులందరు త్యాగజీవులే. బ్రహ్మచారులే. వీరు చక్కగా వారి జీవితాన్ని లక్ష్యము నందుంచుకొని దైవకృపకై వారు ప్రాకులాడుతూ వచ్చారు. వారు పడిన శ్రమలే ఈనాడు యీ రెండు సంస్థలు అభివృద్ధి కావటానికి మూలకారణము. ఈ గంగాధరభట్టు, శంకరభట్టు యిత్యాదులంతా యిందులో పాల్గొని రాత్రింబవళ్ళు శ్రమించి పనిచేస్తూ వచ్చారు. ముద్దనహళ్లి చాలా వెనుకబడి ఉంటున్నది. కానీ అది యిప్పుడు అన్ని రంగములందు అభివృద్ధి చెంది సౌందర్యమును కూడ తీర్చి దిద్దుకుంది. హాస్టలు, గెస్టుహౌస్, క్లాసు రూములు అన్నీ ఉన్నాయి. దీనికంతా స్వామి అనుగ్రహమే మూలకారణమని వారు అనుకుంటున్నారు కానీ కాదు కాదు. వారు పడిన శ్రమకూడా దీనికి మూలకారణము. కరెంటు ఎంత పవరుగా ఉంటున్నప్పటికిని పాజిటివ్, నెగిటివ్ లేకుండా ఏమాత్రం ఉపయోగం ఉండదు. కనుక పాజిటివ్ స్వామి అయినప్పటికిని, ప్రయత్నమనే నెగిటివ్‌లో కూడా ప్రధానమైన శక్తి ఉండాలి. నెగిటివ్ పాజిటివ్ రెండూచేరి ఐకమత్యముచేతనే ఆనందమనే భవనాలుగా నిర్మించారు. ఇప్పుడు రెండు సంస్థలు చక్కగా అభివృద్ధి పొంది విద్యార్థులకు ఆనందాన్ని అనుభవింపచేస్తున్నాయి . విద్యార్థులు కూడా గుణవంతులే వచ్చి చేరుతున్నారు. ఆ సంస్థలో ప్రవేశించిన తక్షణమే వారి యందు

sri sathyasai vahini amrutam

ఆధ్యాత్మికము, నైతికము ఆవిర్భవిస్తున్నవి. దీనిలో ఆదర్శమైన వ్యక్తులు ఆదర్శవంతమైన అధ్యాపకులు ఉండటంచేతనే విద్యార్థుల యొక్క ఉత్సాహ ప్రోత్సాహములు దినదినాభివృద్ధి పొందుతున్నాయి. ఈనాడు ఆదర్శవంతమైన అధ్యాపకులుంటే ఎటువంటి సంస్థనైనా ఆదర్శవంతమైన సంస్థగా రూపొందించవచ్చు. ఒక్క సత్యసాయి సంస్థలయందు మాత్రమే ఈ ఆదర్శవంతమైన టీచర్సు కనిపిస్తున్నారు. ప్రపంచమంతయు, అన్ని విద్యాసంస్థలందు యిలాంటి అధ్యాపకులు ఉంటే ఎంతైనా అభివృద్ధి పొందుతుంది. అధ్యాపకులు ఏవిధంగా ఉండాలి. అధ్యాపకుడు అనే పదమునకు అర్థమును గుర్తించి వర్తించాలి. ఆచరించి అందించేవాడు అధ్యాపకుడు. వారినే ఆచార్యుడని పూర్వకాలములో చెప్పేవారు. ఆచార్య అనగా ఆచరించి విద్యార్థులకందించి ఆదర్శము పోషించేవారు ఆచార్యులు. ఈనాడు పిల్లలకు ఏమి చెప్తున్నామో దానిని మనం చేస్తున్నామా లేదా అనే విచారణ చేయాలి. నీవు చేస్తూ ఉండినప్పుడే నీ పిల్లలకు బోధించే అధికారము నీకు వస్తుంది. కనుక మొట్టమొదట నీలో నీవు పరివర్తన తెచ్చుకోవాలి. First be, next do, third tell. ఈ మూడు మార్గములందు సక్రమమైన దీనిని అనుసరించినప్పుడే విద్యార్థులు సక్రమమైన విద్యార్థులుగా రూపొందుతారు. అలాంటి అధ్యాపకులు యీ రెండు సంస్థల యందు ఉండటంచేత ఈ రెండు సంస్థలు దినదినాభివృద్ధి పొందుతున్నాయి. వీరు ఎవరూ స్వార్థ స్వప్రయోజనాలకోసం పాటుపడేవారు కాదు. అలాంటి అధ్యాపకులు ముందు యీనాడు తయారుకావాలి. నరసింహమూర్తి పూర్వము ఈ లోక సేవాసంస్థయందే ఉండేవాడు. కానీ అక్కడ నుండి ముద్దనహళ్ళికి మార్చినారు. అది కొత్తగా అప్పుడు తయారౌతున్నది. నేను ముద్దనహళ్ళికి వెళ్లినప్పుడు నరసింహమూర్తి! యిది యింకా చిన్నదిగా ఉంటున్నది. దీనికి తగిన వారిని పెట్టుకోవచ్చు, కానీ పెద్దదిగా ఉంటుండి దినదినాభివృద్ధి పొందుతున్న ప్రశాంతి నిలయానికి నీవు రావాలని చెప్పాను. ఆయన అప్పటికప్పుడే రెడీ అయ్యాడు. స్వామి ఆజ్ఞ యిచ్చిన అరగంటలోపలనే తాను తయారైపోయాడు. వచ్చాడు నా కార్లో కూర్చున్నాడు. కానీ ఆ ముద్దనహళ్ళిలోనున్న టీచర్సు అందరు కంటినీరు నింపారు. చెప్పాను. 'అది వేరు యిది వేరు కాదు. రెండూ ఒక్కటే. కనుక మీరే మాత్రము విచారించకండి. వారికి చెప్పవలసిన శాంతిబోధలు చెప్పి నరసింహమూర్తితో యిక్కడకు



sri sathyasai vachanamrutam

వచ్చాను. యిక్కడ మా institute hostel లో పనిచేస్తూ వచ్చాడు. దీనివల్ల కేవలం హాస్టలు యొక్క బాధ్యత మాత్రమే కాకుండా, ఆధ్యాత్మికముగా దినదినాభివృద్ధి కలిగించుకుంటూ, విద్యార్థులకు బోధించుకుంటూ వచ్చాడు. ఇవన్నీ ఎందుకోసం మీకు చెబుతున్నానంటే ఆనాటి వ్యక్తులందరు ఎంతో త్యాగానికి పూనుకొని, వారు చేసిన త్యాగము చేతనే యింత అభివృద్ధికి కారణమని మీకు తెలిపే నిమిత్తమే. **"న కర్మణా న ప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వమానసుః"** అని వేదము కూడా ఉచ్చరించింది. త్యాగము కావాలి. మొట్టమొదట లీడర్సు పనిచేసినప్పుడే విద్యార్థులుగానీ, followers గానీ అందులో ప్రవేశిస్తారు. భగవద్గీతలో చదవి ఉంటారు. **"నమే పార్థాస్తి కర్తవ్యం త్రిషు లోకేషు కించన"** అయ్యా! యీ ముల్లోకములో నాకు కావలసిన పని ఏమీ లేదు. ఏ పనితో నాకు అవసరము లేదు. అన్నింటికిని నేనే మాస్టరు సర్వము నేనే చేస్తున్నాను. నేనే చేయిస్తున్నాను. నేనే చేస్తున్నాను నేనే చూస్తున్నాను. నేను చేయవలసిన పని ఏముంది. ఎందుకోసం యిట్లా పని చేస్తున్నాను. తెల్లవారి లేచింది మొదలుకొని రాత్రి పరుండునంత వరకు ఈ శరీరముతో అనేక విధములైన పనులు చేస్తున్నాను. అనగా పెద్దలను చూచి పిల్లలు పనిలో ప్రవేశించటానికి ఉత్సాహపడతారు. పిల్లలకు ఆదర్శము నిరూపించే నిమిత్తమై పెద్దలు పని చేయాలి. ఇదియే నా అవతార లక్ష్యము అని శ్రీకృష్ణుడు చెప్పాడు. అవతార లక్షణాలన్నీ యీ విధంగానే తాను చేసి యితరులకు చూపించేవి. స్వామీ ఏమైనా message ప్రసాదించమంటే my life is my message అంటాను. తెల్లవారి లేచినది మొదలుకొని రాత్రి పరుండునంత వరకు నేను పనులు చేస్తూనే ఉంటుంటాను. ఏపని? అంతా భక్తుల పనే. నా పని ఏమీ లేదు. యిచ్చిన letters చూడటము వచ్చిన వారికి యింటర్వ్యూలు యిచ్చి వారితో సంభాషించటము చింతించే వారికి ఆనందము కలిగించటము, విచారించే వారి విచారములు తీర్చటము. ఇది అవతార తత్త్వాలకు, లౌకికతత్త్వాలకు ఉన్న వ్యత్యాసము. కన్నీరు తప్పించు, కన్నీరు తెప్పించు. ఏ కన్నీరు తెప్పిస్తాడు, ఏ కన్నీరు ఆపివేస్తాడు. స్వామి కోసం ఏడ్చే ఏడ్పు తెప్పిస్తాడు. లోకం కోసం ఏడ్చే కన్నీరు తప్పిస్తాడు.

**కన్నీరు తప్పించు, కన్నీరు తెప్పించు చిన్మయమూర్తి ఓ చిన్నిసాయి**
**పిచ్చులు పట్టించు, పిచ్చి పోగొట్టు సచ్చిదానంద ఓ సాయిబాబా.**

sri sathyasai vacharamrutam

ఏపిచ్చి? సాయిబాబా పిచ్చి పట్టిస్తాడు. లోకం పిచ్చి తప్పిస్తాడు. ఇది సాయిబాబా చేసే పని. దీనివల్ల ఏమౌతుంది. సర్వులకు ఒక విధమైన ఆదర్శము అందించిన వారే కాకుండా ఆధ్యాత్మికంగా, నైతికంగా, ధార్మికంగా కొంత అభివృద్ధి పొందినవారౌతారు. కనుక దైవం ఎప్పుడు తాను చేసి చేయించి చూపించే తత్వమే. కనుక భగవత్తత్వాన్ని అర్థం చేసుకోటం అందరికి సాధ్యం కాదు. కానీ యీ అర్థాన్ని మీరు చక్కగా గుర్తించవలెనంటే ముద్దనహళ్ళి, అలికె ఈ రెండు గ్రామాలకు మీరు వెళ్ళి చూస్తే ఏవిధంగా జరుగుతున్నాయో చక్కగా అర్థమవుతుంది. అధ్యాపకులు కూడా ఆడంబర జీవితానికి ఏమాత్రము అలవాటు పడలేదు. నేను ముద్దనహళ్ళి, అళికెకు వెళ్లాను. అక్కడ టీచర్సు రూములంతా చూచుకుంటూ వచ్చాను. టీచర్సు ఎలాంటి రూములలో ఉన్నారో తెలుసునా? 4' x 6' రూములో ఒక చాప ఉంటుంది. ఏ mat. Cane mat వేసుకుంటారు. దానిపైననే పండుకుంటారు. వారికి సుఖము అనేది ఏమాత్రము తెలియదు. సుఖము కావాలని కూడా వారు ఆశించటం లేదు. నేను చెప్పాను తలక్రిందకు ఒక దిండైనా ఉండాలి కదా అని. స్వామీ! మీరు యిచ్చిన చేయి ఉంది కదా! దానిని దిండుగా పెట్టుకొని పండుకుంటాను అన్నాడు. ఈ చేయినే పిల్లోగా పెట్టుకొని, ఆ చాపనే bed గా తీసుకొని చక్కగా ఆనందముగా నిద్రిస్తుంటారు. ఈ త్యాగములో యింత ఆనందముంటున్నాది. త్యాగము లేకుండా భోగములో నిల్చినవానికి dunlop bed వేసుకున్నా dunlop pillow పెట్టుకున్నా, air condition పెట్టుకున్నా నిద్రరావటం లేదు. భోగము అనుకూలము లనందిస్తుంది గానీ ఆనందము నందించదు. ప్రాకృతమైనది కేవలం మందులనందిస్తుంది గానీ ఆరోగ్యమునందించదు. కనుక లౌకికమైన ధనంచేత సుఖపడతా మనుకోటం చాలా వెఱ్ఱితనము. ధనము ఏమాత్రము మానవుని సుఖపెట్టటం లేదు. మరింత విచారములో ముంచుతున్నాది ధనము. ఈనాటి మానవుడు ధనము ధనము అని ధనము కోసం అఱ్ఱులు చాస్తున్నాడు. కనుక అట్టి మానవునికి శాంతి అనేది ఎక్కడా కనిపించటం లేదు. కానీ అక్కడ వెళ్లి చూస్తే అక్కడ అధ్యాపకుల జీవితం చాలా త్యాగమయంగా ఉంటున్నాది. నేను చెప్పాను త్యాగమునకు యిదియే అర్థము అని. త్యాగము అంటే ఏమిటి? పేరు పెట్టుకున్నంత మాత్రమున త్యాగమా కాదు. త్యాగరాజు కూడా అదే చెప్పాడు. '**నిధి చాలా సుఖమా, ఈశ్వర సన్నిధి సుఖమా**

sri sathyasai vahini vachanamrutam

**నిజముగ తెలుపుము మనసా?'** అన్నాడు. దైవచింతన చేస్తుండిన వారికి అదే గొప్ప సుఖము, మోక్షము. దానికంటె స్వర్గము మరొకటి లేదు. ఆవిధమైన త్యాగజీవితము గడుపుతూ వస్తున్నారు. ఇలాంటి టీచర్సు అక్కడ ఉండటం చేత యీనాడు యీ ముద్దనహళ్ళి, అలికే అన్ని రంగములలో అభివృద్ధి పొందుతూ ఉంది. రెండు ప్రాంతముల నుండి యిక్కడకు వచ్చి స్వామిని దర్శించి పోతుంటారు. స్వామి యొక్క ప్రేమతత్త్వమే వారికి పెద్ద బలము. స్వామి వారికి యిచ్చిన యింటర్వ్యూయందే వారికి తగిన బలము ఏర్పడుతున్నాది. కనుక స్వామి యొక్క సన్నిహిత సంబంధ బాంధవ్యము అప్పుడప్పుడు యీవిధంగా జరుగుతూ ఉండటంచేత వారు అంత శక్తివంతులుగా రూపొందుతున్నారు. ఈ స్వామికి, వారికి ఉన్న సన్నిహిత సంబంధము హృదయ పూర్వకమైన సంబంధమే గానీ దేహ సంబంధము కాదు. heart to heart. Love to love. ఒక్కతూరి వారితో మాట్లాడేటప్పటికి ఎంతో ఉప్పొంగి పోతుంటారు. నేను అప్పుడప్పుడు బెంగుళూరుకు వస్తూ పోతున్నప్పుడు ముద్దనహళ్లి పోతుంటాను. అక్కడికి వెళ్లి చూచినప్పుడు అధ్యాపకులు మాత్రమే కాదు, చిన్నచిన్న పిల్లలు కూడా మూడుగంటలై నప్పటికిని నీరు కూడా త్రాగరు. ఎండలో నిల్చుకొని చూస్తూ ఉంటుంటారు. తిరిగి పనులు చూచుకొని బయలుదేరే ముందుగా అక్కడ కూడా నిల్చుకొని ఉంటారు. నాయనా చిన్నపిల్లలు మీరు భోజనం చేసుకొని రండి అని అంటే భోజనం మాకు అక్కరలేదంటారు. మిమ్మల్ని చూడటంతోనే మాకడుపు నిండిపోతుంది అంటారు. అంత భక్తిప్రపత్తులతో నిండిన విద్యార్థులక్కడ. దీనికంతా మూలకారణము అధ్యాపకులు తెచ్చే మార్పులే యివన్నీ. ఈవిధమైన ట్రైనింగు యిస్తున్నారు పిల్లలకు. ట్రైనింగు యిచ్చినంత మాత్రమున చాలదు. వారి దగ్గర ఆ source ఉండాలి. ఇది కేవలం మిలట్రీ ఫోర్సు మాదిరి కాదు. బలవంతముతో చేయటం కాదు. హృదయ సంబంధమైన ప్రేమతో అభివృద్ధి అయ్యేది.

**నిష్కామ కర్మ**

ప్రేమ ఒక్కటి ఉంటే ఎన్నైనా మనం సాధించవచ్చు. ప్రేమయే దైవం. ప్రపంచమే దైవం. హృదయమే దైవం, సుఖమే దైవం. సర్వమూ దైవమే. అలాంటి ప్రేమతత్త్వము మరచిపోవటం చేతనే యిన్ని అవస్థలకు గురైపోతున్నారు. ఈనాడు సంపాదించవలసినది



sri sathyasai vahanamrutam

ప్రేమబలమేగానీ ధనబలము కాదు. దైవప్రేమను సంపాదించుకున్నవారికి అన్ని బలములు లభిస్తాయి. ఆ ప్రేమకోసం పాటుపడటం లేదు. ఏదో కొన్ని అనుకూలాలు కావాలి, మాకు తగిన సదుపాయాలు కావాలి అనుకుంటున్నారు. ఈ సదుపాయములు, అనుకూలములు ఎంతకాలం? ఇవంతా క్షణములో మారిపోయేవి. దానికోసమే శంకరుల వారు చెప్పారు.

**'మాకురు ధనజన యౌవ్వనగర్వం హరిఠి నిమేషాత్కాలాస్సర్వం'**

ఒక్క సెకండులో కదలిపోయేవి. ఇలాంటి సుఖాలు మనకు సుఖమా? ఇంకా కొన్ని పట్టణములు మనం వెడితే ఈ అధ్యాపకులు ఆశించే ఆశలకు హద్దే లేదు. అసలు మొట్టమొదట అధ్యాపకులు విచారించవలసింది ఒక్కటే. మేము ఇంత జీతాలు తీసుకుంటున్నాము. ఈ జీతాలకు తగిన పని మేము చేస్తున్నామా లేదా అని తమకు తాము ప్రశ్న వేసుకోవాలి. ఇంకా ఇంకా గవర్నమెంటు వారు జీతాలు పెంచుతూనే ఉంటున్నారు. ఉన్న జీతంతో తృప్తి పొందాలి. అప్పుడే శాంతి కల్గుతుంది. కానీ తృప్తి లేకుండా ఉండినప్పుడు ఎంత సంపాదించినా వీరికి అశాంతే. ప్రతి మానవుడు ఏ ఉద్యోగమునందు గానీ ఎంత జీతం తీసుకుంటున్నాం, జీతానికి తగిన పని మనం చేస్తున్నామా లేదా అనే ప్రశ్న మొట్టమొదట వేసుకోవాలి. అదియే ప్రతిఫలాపేక్ష లేకుండా ఉన్నటువంటి కర్మ. దీనినే నిష్కామకర్మ అంటారు. తీసుకున్న ధనమునకు తగినంత పని నీవు చేయి. ధనము తీసుకుంటున్నావు, పని చేయకుండాపోతే యింతకంటే ద్రోహం ఏముంటుంది చెప్పండి. దాని వల్లనే భారతదేశము అన్ని దేశాలనుండి ఇప్పుడు బిక్షము ఎత్తుతున్నది. అందరి దగ్గర తెస్తున్నారు. ఉద్యోగస్తులకిస్తున్నారు. కానీ వారితో పని చేయించుకుంటే దేశము ఎంత అభివృద్ధి అవుతుంది. భారతదేశములో నున్న సుఖాలు, సంతోషాలు మరొక దేశములో లేవు. చాలా విశాలమైన భూమి ఉన్నది. జీవనదులు కావలసినంత రీతిగా ప్రవహిస్తున్నాయి. ఎక్కడ చూచినా అనుకూలాలు ఉన్నాయి. కానీ తినటానికి తిండి లేకుండా పోతున్నారు. కారణం ఏమిటి? పనిచేయటం లేదు. నిజంగా భారతదేశములో మొట్టమొదట చేయవలసినది సోమరితనమును దూరం చేయాలి. ఈ సోమరితనం దినదినానికి పెరిగిపోతున్నాది. పల్లెలలో చక్కగా భూమి దున్ని చక్కగా సంపాయించుకుంటున్న ప్రజలందరు, ఈ చిన్నచిన్న రైతులందరు, టౌను జీవితాన్ని ఆశించి అక్కడికు పోతే టీవీలు

sri sathyasaivachanamrutam

అన్నీ ఉంటున్నా వాని భూమిని అమ్ముకొని టౌనుకి పోయి ధనమున్నంతవరకు అనేక సుఖాలు అనుభవించి తదుపరి విచారిస్తున్నారు. అది కాదు. ఉన్న పల్లెలోనే మనం పనిచేయాలి. పల్లెను ఆదర్శవంతమైన పల్లెగా రూపొందింపచేయాలి. మొట్టమొదట నేను పాతమందిరములో ఉండినాను. మైసూరు మహారాణి వచ్చింది. కర్నాటకపల్లె వచ్చి అక్కడ నుంచి నడుచుకొని రావాలి. 'స్వామీ! యీపల్లెలో మీరు ఉంటే వచ్చే భక్తులకంతా శ్రమగా ఉంటుంది. మీరు అక్కడకు రండి. కావలసినంత భూమి యిస్తాము. ఆశ్రమము కట్టిస్తామన్నారు.' నాకు ఆ ఆశ్రమాలు అక్కరలేదు. ఆ భూములు నాకు అక్కరలేదు. ఈ భూమే నాభూమి. **'జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపీ గరీయసి.'** యిది పల్లెగా కనిపిస్తున్నాది యిప్పుడు నీకు. మున్ముందు చూడు యిది ఎంత అభివృద్ధి పొందుతుందో అన్నాను. 150 మంది జనాభా ఉండే చిన్న పుట్టపర్తి. ఓటు వేయాలంటే 100 ఓట్లే. యిప్పుడు ఎంత అయిపోయింది చూడండి. ఎంత పెద్ద భూములు వచ్చాయి. ఈ చిన్నపల్లెలో యూనివర్సిటీ రావాలంటే వీలవుతుందా. కాదుకాదు. ఏరోడ్రోమ్ తయారైపోయింది. పెద్దపెద్ద పట్టణాలలో లేదు ఏరోడ్రోమ్. గొప్ప ఆసుపత్రి. యివన్నీ పల్లెకు సంబంధించినవా? పట్టణమునకు సంబంధించినవా? పల్లెవాసులంతా అభివృద్ధికి వచ్చారు. ఈ పల్లెను పట్టణంగా మనం తయారుచేయాలి. అంతేగానీ పల్లె వదలి పెట్టిపోతే పల్లె పాడైపోతుంది. భూమిని నమ్ముకున్న వారికి ఏనాటికి కొరత ఉండదు. శ్రీనాధుడు పోతన దగ్గరకు వచ్చి 'అయ్యా బావగారు! మీరు తినటానికి తిండి లేకుండా అవస్థపడుతున్నారు. ఈ రాజుకు మీ భాగవతం అంకితము చేస్తే కావలసినంత ధనము యిస్తాడు' అన్నాడు. అప్పుడు పోతన చెప్పాడు. **'బాలరసాలసాల నవపల్లవ కోమల కావ్యకన్యకున్'** ఈ సరస్వతిని తీసుకుపోయి ఆ రాజుకు నేను అంకితం చేయటమా? నా భూమిని దున్నుకొని నేను బ్రతుకుతాను. నాయొక్క పవిత్రమైన చరిత్ర రాజుకు అంకితం చేయను. రామునికే అంకితం చేస్తాను. భగవంతునికి అంకితం చేస్తాను గానీ పరులకు అంకితం చేయను అన్నాడు. పరులకు అంకితం చేసి ప్రయోజనం ఏమిటి. ధనము రావచ్చును. ధనము వల్ల సుఖము ఏమిటి? ధనం ఎంత సుఖాన్ని అందిస్తుంది. యిదే శంకరాచార్యులు కూడా చెప్పాడు. 11 మంది శిష్యులతో గంగానదికి స్నానానికి వెడుతున్నాడు. ఒక చెట్టుక్రింద డుకృఞ్కరణే

sri sathyasai vahamrutam

దృకృఞ్‌కరణే అని పాణిని గ్రామరును వల్లిస్తున్నాడు. శంకరులవారు వెళ్లి 'అయ్యా ఏమిటి నీవు వల్లించేది? పాణిని వ్యాకరణము. ఈ వ్యాకరణము వల్ల నాకు ఎంతైనా అభివృద్ధి ఉంటున్నాది జీవితములో. ఈ గ్రామరు నీకు ఏమి సుఖాన్ని యిస్తుంది అడిగాడు'. గొప్పరాజుల దగ్గర గొప్ప పండితుడుగా ఉంటాను. పండితుడని కావలసినంత ధనము రాజుగారు నాకు అందిస్తారు. దానివల్ల కుటుంబ సుఖము అనుభవిస్తాను. 'ఎంత వరకు అనుభవిస్తావు జీవితమున్నంత వరకు అలా అనుభవిస్తావు ఆతరువాత ఏమి చేస్తావు? జవాబు చెప్పలేదు'. పిచ్చివాడా! ఈ జీవితము క్షణికము. దీనికోసం నీవు పాటుపడుతున్నావు.

**భజగోవిందం భజగోవిందం గోవిందం భజ మూఢమతే**
**సంప్రాప్తే సన్నిహితే కాలే నహినహి రక్షతి దృకృఞ్కరణే**

ఈ కలియుగమునందు దీనికంటె మించిన సులభమైన మార్గము మరొకటి లేదు.

**నాస్తి నాస్తి మహాభాగ కలికాల సమం యుగం**
**స్మరణాచ్చింతనాదేవ ప్రాప్తాహి పరమాగతిః**

ఈ కలికాలములో భగవన్నామ చింతన కంటె మరొక సులభమార్గము లేదు. ప్రేమచేత ఒక్కతూరి నామస్మరణ చేసినా చాలు.

**పరోపకారార్థ మిదం శరీరం**

ముద్దనహళ్ళి, అళికే వెళ్ళినప్పుడు నామస్మరణ ఎంత ఆనందంగా చేస్తుంటారో వినటానికే ఎంతో ఆనందం. ఇక్కడ కూడా ఉంటున్నది. ఇక్కడ తక్కువ అని నేను చెప్పటం లేదు. కానీ పిల్లలు పెరిగే కొలది పెరిగేకొలది ఆశలు కూడా పెరుగుతూ ఉంటాయి. పిల్లలు చిన్నవారు కనుక తక్కువ desires ఉంటాయి. అక్కడ less luggage more comfort ఇది more luggage less comfort. ఇది తగ్గించుకోవాలి. ఎంత లగేజి తగ్గించుకుంటారో అంత ఆనందాన్ని అనుభవిస్తారు. కర్చీఫ్ దేనితో తయారు చేయబడింది. ప్రత్తితో తయారు చేయబడింది. ఈ కర్చీఫ్ పైకి ఎగరవేస్తే క్రింద పడిపోతున్నాది. కారణం ఏమిటి భారంగా ఉంటున్నాది. భారంగా ఉండటం వల్ల క్రిందకు పడిపోతున్నాది. యిదే ప్రత్తిగా ఉంటే ఊదితే

srisathyasaivachanamrutam

పైకిపోతుంది. ఎంత లైట్ అయితే అంత పైకి పోతుంది. ఊర్ధ్వమునకు పోతుంది. కోరికలు అధికమయ్యేకొలది క్రమక్రమేణా అట్టడుగుకు పడిపోతున్నాది. తృప్తిలేని సముద్రం మీరు చూచినారు. ఎన్ని నదులు వచ్చినా దానికి తృప్తి అనేదే లేదు. యింకా రానీ యింకా రానీ అని ఆశిస్తూనే ఉంటుంది. ఆశ ఉన్న సముద్రం ఎక్కడుంది. అట్టడుగున పడిపోయింది. సూర్యకిరణములచే ఆవిరిగా మారిన నీటి మేఘములు పైకి పోయి ఘర్జిస్తున్నాయి. లైటు కావటం చేత సముద్రాన్ని చూచి అది ఘర్జిస్తున్నాది. 'ఓసముద్రమా! నీవు బరువెక్కి పోవటం చేత నీగతి ఆవిధంగా ఉంటున్నాది నేను లైట్ కావటం చేత పైకిపోయి ఆనందిస్తున్నాను. నేను ఎంత లైటు అయిపోతున్నానో అంత ఉన్నత స్థాయికి పోతున్నాను. విద్యార్థులు చదువుకోవలసిందే. ఆశలు మాత్రం కొంతవరకు తగ్గించుకోవాలి. చదువులో మంచి శ్రద్ధ చూపించండి. కానీ చదువుకున్నది పదిమందికి పంచేదానిలో శ్రద్ధ చూపించాలి. నిత్య జీవితము ఆడంబరముగా గడపకూడదు. చిన్న ఉదాహరణ. మీకందరికి తెలుసు. ఒక సైంటిస్టు కుమారుడు. నీల్ అనే తల్లి కుమారుడు. ఒకనాడు పిల్లవాడుగా ఉన్నప్పుడు పరుగెత్తి వచ్చాడు. అమ్మ నా స్నేహితులందరు మంచి డ్రస్సు వేసుకొని, చేతికి ఉంగరాలు పెట్టుకొని స్కూలుకు వస్తున్నారు. నాకు మంచి డ్రస్సు కుట్టించు. మంచి ఉంగరాలు పెట్టమని ఏడ్చాడు. 'నాయనా! మొట్టమొదట మన యింటి పరిస్థితి అర్థం చేసుకో. నాశక్తిని నీవు అర్థం చేసుకో. తదుపరి నీవు కోరవలసిన కోరికలు కోరు. నా పరిస్థితి ఎట్లా ఉంది. నేను బయట వారి గుడ్డలు కుట్టి వారు యిచ్చిన డబ్బుతో ఈ జీవితాన్ని గడుపుతున్నాను. ఇలాంటి పరిస్థితిలో నీకు ఫ్యాషను బట్టలు, ఉంగరాలు కావాలంటే నేను ఎక్కడ నుంచి తెచ్చేది. నీవు సహజ జీవితాన్ని గడుపు. కొంతవరకు simple life గడుపు. అని ఆమె పరిస్థితి చక్కగా బోధ చేసింది. ఆ మాటలు కుమారుని హృదయంలో నాటుకొని పోయినాయి. ఏనాడు తిరిగి ఆవిధంగా తల్లిని గుడ్డలు కుట్టించమని గానీ, ఉంగరాలు యిమ్మనిగానీ అడగలేదు. స్కూలు ఫైనలు వరకు వచ్చాడు. అక్కడనుంచి తానే శ్రమపడి లండన్ పోయి చేరాడు. అక్కడ కాలేజీలో చక్కగా ఉత్తీర్ణుడైపోయాడు. అక్కడ ఒక test వ్రాసాడు. కాలేజీలో లెక్చరర్సు యితడు వ్రాసిన test ను మెచ్చుకున్నారు. ప్యాసు అయిన తరువాత యీ కాలేజీ లోపలే ప్రొఫెసరుగా ఉండమని కోరారు. నాతల్లి వృద్ధురాలైంది. నేను

sri sathyasai vachanamrutam

యింతటి పరిస్థితికి రావటానికి నాతల్లియే మూలకారణము. కనుక నాతల్లికి తగిన సేవ నేను చేయాలి. దేశములో సంపాయించుకునేందుకు రాలేదు. ప్రతి విషయమునందు విద్యార్థులు ఆవిధమైన త్యాగమునకు పూనుకోవాలి. దేశము యొక్క విశ్వాసము మనం మర్చిపోకుండా ఉండాలి. ఈ nation యొక్క సంబంధమే లేకుండా ఉన్నాది యీనాడు విద్యార్థులకు. ఈ నేషనాలిటీ తత్వాన్ని గుర్తించాలి. ఎలాంటి పరిస్థితిలో మనం ఉంటున్నాము. ఈ దేశము యిట్లా మారిపోటానికి కారణం ఏమిటి? తిరిగి సరియైన స్థితికి రావటానికి ఏది సరైన మార్గము? ప్రాచీన భారతదేశము యొక్క పవిత్రత యీనాడు తిరిగి తెప్పించాలి. దీనికి ఏమి చేయాలి? పదిమందితో చేరి, సమాజములో ప్రవేశించి, సమాజ సేవద్వారా సర్వలోకాన్ని సేవించాలి. సమాజసేవలో పాల్గొనాలి. చిన్న గ్రామాలకు వెళ్లాలి. మొట్టమొదట వారికి ఏమి అనానుకూలములుంటున్నాయో వారికి తగిన సేవలు చేయాలి. ఆ గ్రామస్థులు కూరగాయలు కొనుక్కోవాలంటే కష్టం. ఈనాడు కూరగాయల వెల పెరిగిపోయింది. చిన్న చిన్న యిండ్లలో ఉండే వారి యిండ్లలో ఒక్కొక్క మునగచెట్టు నాటాలి. మునక్కాయలుచేత, మునగఆకుచేత వారు కూర వండుకోవచ్చును. యింకా స్థలమే ఉంటే ఒక కొబ్బరిచెట్టు నాటండి. కరివేపాకు చెట్టు. ఈ కరివేపాకు చెట్టు ఉంటే వారు ఎక్కడా పోయి కొనక్కరలేదు. ఈ మూడు మంచి ప్రొటీను, iron యిచ్చేటువంటివి. ఈవిధంగా వారికిచ్చి, వారి పిల్లలు చదువుకునేవారుంటే వారికి విద్యకూడా నేర్పించాలి మనం. అశుద్ధముగా ఉండిన పిల్లలకు స్నానాలు చేయించి వారికి తగిన ఆరోగ్యమును అందించాలి. ఇప్పుడు పల్లెలలో Sanitary condition చాలా చెడిపోయింది. వారికి ఏదైనా మార్గము చూపించాలి. వారి యిండ్ల వెనుక గుంతలు తవ్వి బండలు వేసి తాత్కాలికంగా సదుపాయము చూపించాలి. నీరు లేని పరిస్థితి ఉంటే బావులు తవ్వి నీరును కలిగించాలి. ఈనాడు మన పిల్లలంతా చేయవలసింది సమాజసేవ, సమాజసేవ. అదే నిజమైన చదువు. ఆ చదువులోని సారమదియే. పరోపకారార్థ మిదం శరీరం. ఈ శరీరమిచ్చినది. పరోపకారము కోసమనే. నీ శరీరము నీవు పెంచుకొని ఆనందముగా కూర్చోటం కాదు. భగవంతుడిచ్చిన యీ శరీరాన్ని సమాజ ప్రజలకు వినియోగించి, సేవలు సల్పి మన blood ను పవిత్రము గావించుకోవాలి. ఈవిధమైన సేవలలో మన విద్యాసంస్థల వారంతా



sri sathyasai vahini amrutam

పాల్గొంటే ఎంతైనా అభివృద్ధికి వస్తుంది దేశము. యుగయుగములనుండి, తరతరముల నుండి భారతదేశము యితరదేశములకు సుస్థిరమైన శాంతి భద్రతలను ఆధ్యాత్మికంగా అందించి ఎన్నివిధములో కాపాడుతూ వచ్చింది. ఆధ్యాత్మిక తత్వాన్ని మనం ప్రబోధించాలి. ఈ ఆధ్యాత్మికత లేకపోవటం చేత ఇన్ని అవస్థలకు మనం గురౌతున్నాము. లోకములో ఏ వస్తువైనా డబ్బు పెట్టకుండా కొనటానికి అవుతుందా? వీలే కాదు. కానీ డబ్బు లేకుండా సూర్యుడు వెలుతురు యిస్తున్నాడు. మేఘములు వర్షిస్తున్నాయి. కావలసినంత సదుపాయములు చేస్తున్నాయి. ఈ వృక్షములంతా చక్కని ఆక్సిజనునందిస్తున్నాయి. సహజ ప్రకృతి మనకు ఎంత సహాయము చేస్తున్నాది. కనుక nature is the best teacher. ఈ టీచరు తత్వాన్ని మనం గుర్తించుకొని మనం తగిన సేవలు చేయాలి. గవర్నమెంటుకి ఒక యిల్లు కట్టుకుంటే tax కట్టాలి. అన్నింటికి tax. కుంభవర్షము కురుస్తున్నాది. దీనిని ఏమి tax యిస్తున్నావు. ప్రకాశవంతమైన సూర్యుడు వెలుగుతున్నాడు. దీనికి ఏమి tax యిస్తున్నాము. ఈ వెలుతురు నీవు ఎట్లా అనుభవిస్తున్నావు. తల్లి బిడ్డకు పాలు యిస్తున్నాది. తన రక్తమును పాలుగా మార్చి పిల్లలకు యిస్తున్నాది. ఏమి tax యిస్తున్నావు నీవు. యిత్యాది సహజమైన ఫలితములు ఎన్నియో అందిస్తున్నది ప్రకృతి. దీనిని మనం చక్కగా గుర్తించుకోవాలి. ఏ పని చేయవలసినా మనకు 5మంది సలహాదారులు ఉన్నారు. ఈ సలహాదారులను మనం సంప్రదించాలి. ఎవరు యీ advisers. ఎక్కడనో మనం వెతకనక్కరలేదు. ఎవరు? ఎక్కడ, ఎప్పుడు, ఎట్లా ఏమి? వీటిని మనం అనుసరిస్తే ఎన్నైనా answers మనకు చిక్కుతాయి. ఇప్పుడు ఎవరైనా ఇంటికి వస్తే ఎవరని విచారించు. ఎందుకోసం వచ్చాడు? ఎక్కడ నుండి వచ్చాడు? ఎవరికోసం వచ్చాడు? ఈవిధంగా విచారించుకుంటే అతన్ని గౌరవంగా మనం పలకరిస్తాము. ఆ గౌరవమే మనకు గౌరవాన్ని అందిస్తుంది. గౌరవము యిచ్చి గౌరవము పుచ్చుకోవాలి. ఎక్కడైనా చెడ్డమాటలు జరుగుతుంటే అక్కడ ఏమాత్రము చెవిపెట్టకు. ఆ స్థలము వదలి నీవు వెళ్లు. ఎక్కడైనా చెడ్డ పనులు జరుగుతుంటే అక్కడ నీవు ఉండవద్దు. ఆ స్థలము వదలిపో. అప్పుడు నీ మనస్సు పవిత్రముగా ఉంటుంది.

sri sathyasai vahanamrutam

**See no evil, see what is good**
**hear no evil, hear what is good**
**talk no evil, talk what is good**
**think no evil, think what is good.**
**Do no evil, do what is good**
**This is the way to God.**

ఎప్పుడు చూసినా bad look, bad hearing, bad thoughts, bad work ఉంటే you become bad. విద్యార్థులు మొట్టమొదట చెడ్డమాటలు మాట్లాడే చోట ఏమాత్రము ప్రవేశించకూడదు. ఎందుకంటే యింకా మీది tender mind. చాలా పవిత్రమైన సున్నితమైన mind. ఏ కష్టములు, ఏ నష్టములు, ఏ బాధలు తెలియవు. కనుక చెడ్డమాటలు మాట్లాడటానికి ఏమాత్రము ప్రవేశించవద్దు. ఒకవేళ విని తరువాత తిరిగి వచ్చి యింకొకరికి చెప్పకూడదు. అది నీవు hurt చేసినట్టవుతుంది. మంచి చెప్పు. చెడ్డవి చెప్పకూడదు. చెడ్డ చెప్పటం వల్ల వారు చాలా బాధపడవచ్చు. యితరులను బాధ పెట్టటము hurt కాదా. నీకేమైనా hurt జరుగుతే నీవు జీర్ణించుకో అంతేగానీ యితరులకు చెప్పవద్దు. ఆవిధంగా చెడ్డను ఏమాత్రము యితరులకు చెప్పకూడదు. ఆ చెడ్డ చెప్పేవారు చాలా చెడ్డవారే. నిజంగా మంచివారైతే చెడ్డ ఏమాత్రము చెప్పరు. నీవు వినటమే ఒక చెడ్డ. విన్నటువంటిది నీ నుంచి నీవు పవిత్రం చేసుకో. కానీ మరొకరికి చెప్పకూడదు. ఈవిధమైన గుణములు మనం నేర్చుకుంటే యింతకంటె గొప్పజ్ఞానం ఏమున్నది. కనుక జ్ఞానాదేవత్ కైవల్యం అన్నారు. జ్ఞానమంటే ఏమనుకున్నారు? అద్వైత దర్శనం జ్ఞానమన్నారు. గ్రంధ పరిచయమే జ్ఞానమన్నారు. ఇవంతా జ్ఞానాలే కాదు. ఏనాడు మానవత్వము ఒకరిని నొప్పించకుండా ఉండే తత్వము ఉంటుందో అదే నిజమైన జ్ఞానము. ఎవ్వరిని బాధపెట్టవద్దు. నీవు బాధపడవద్దు.

నొప్పించక తానొవ్వక తప్పించుకు తిరుగువాడు ధన్యుడు అన్నారు. ఏనాడు చెడ్డమాటలు వినకండి. చెడ్డపనులు జరుగుతుంటే అక్కడ ఉండకండి. ఒకవేళ నీకు శక్తి సామర్థ్యములుంటే ఈ పని నీవు చేయకూడదని ఖండించండి. ఆ శక్తి మీకుంటున్నది. మన

sri sathyasai vachanamrutam

విద్యార్థులందరు ఆవిధమైన ట్రైనింగులో ప్రవేశించి దేశానికి తగిన ఆదర్శమునందించాలి. మిమ్మల్ని చూచి మిగతా విద్యార్థులు అనుసరించవచ్చు. యితరులకు ఆదర్శవంతముగా నీవు ప్రవర్తించు. మొట్టమొదట మన ప్రవర్తన చాలా మంచిదిగా ఉండాలి. అందువల్లనే నీతి అన్నారు. అనగా మంచినడత. నీ నడవడిక మంచిగా ఉన్నప్పుడు అంతకంటె మంచి character ఏమున్నాది. Character అంటే ఏమిటి? మంచి నడతను అభివృద్ధిపరచుకోటమే character. దైవముతో సంబంధము చేసుకోటం. దైవాన్ని స్మరించటం దైవచింతన చేత చింతలంతా మర్చిపోవటం. ఏమాత్రము చింతలకు అవకాశమే యివ్వవద్దు. ఎక్కడైనా చెడ్డవాసన వస్తే ఊదొత్తులు వెలిగిస్తావు. ఆ ఊదొత్తులవలన చెడ్డ వాసన తొలగిపోతుంది. నీకు చెడ్డ ఏమైనా ఉంటే మంచిని అభివృద్ధిపరచుకో. అప్పుడు యీ చెడ్డ ఉండినా బాధించదు.

విద్యార్థులారా! గ్రంథ పరిచయముతోబాటు నీ ప్రవర్తన, నిత్యజీవితము పవిత్రమైన జీవితముగా యితరులకందించటానికి ప్రయత్నించాలి. కానీ దీనికి అధ్యాపకులు తోడునీడగా ఉండాలి. మన అధ్యాపకులు చాలా మంచివారే, అంటే యితరులు చెడ్డవారని నేను చెప్పటం కాదు. కొన్ని కొన్ని పరిస్థితులవల్ల వారి కుటుంబపరిస్థితులవల్ల వాతావరణంవల్ల కొన్ని కొన్ని మార్పులు జరుగు తుంటాయి. అన్నీ చక్కగా ఉండిన వారికి ఏమి రోగము? ఎందుకు పిల్లలను చక్కగా ప్రేమించకూడదు. పిల్లల యొక్క సంబంధ బాంధవ్యము ఎందుకు పెంచుకోకూడదు. పిల్లలంతా క్లాసులోకి వచ్చారు. వారికి lecture యిచ్చి వెళ్లిపోతున్నావు. యింతేనా నీ పని. వారితో వ్యక్తిగతంగా సంబంధం పెంచుకోవాలి. వారి doubts ఏమిటో విచారించాలి. వారు ఎందుకు క్లాసులో backword గా ఉన్నారో విచారించాలి. ఏ subject లో వారు చక్కగా ఉండటం లేదు. ఆ subject ను చక్కగా తీసుకోవాలి. వారితో నవ్వుతూ మాట్లాడాలి. కానీ ఆవిధమైన సంబంధము ఏనాడూ లేదు. అది లేని సమయంలో వారు టీచర్సే కారు. ఏదో సిలబస్ ప్రకారము క్లాసుకుపోయి teach చేసి వస్తున్నారు. ఇదంతా artificial గా కనిపిస్తున్నాది. ఇలాంటి వారికి heart ఉండి ప్రయోజనం ఏమిటి? Heart ఉన్నవాడు వారిని కూర్చోబెట్టుకొని చక్కగా తీర్చిదిద్దాలి. వానిని కూడా మంచి 1st class రావటానికి తగిన కృషి చేయాలి. ఆవిధంగా శ్రమపడి ఈ

sri sathyasai vahini vachanamrutam

టైమే ఆ టైమే అని టైమునకు మనం లొంగకూడదు. తెల్లవారి 8 గంటల నుండి సాయంత్రం 3 గం॥ల వరకే మన కాలేజీ అని పెట్టుకోకూడదు. నీవు అవసరమై వచ్చినా నాలుగు గంటల వరకు ఉండు. యింటికి వచ్చి, ఏమి పనిచేస్తావు నీవు. యింటికి వచ్చి చేసే పని ఏమీ లేదు. ఇంట్లో చేసే పని అక్కడే చేయి. అప్పుడు పదిమందిని నీవు బాగుపరచినవాడౌతావు. నీకు మంచి పేరు కూడా వస్తుంది. నిజమైన గురువు అనే పేరు తెప్పించుకుంటావు. ఈనాడు గురువు అంటే భారమైనవారు అయిపోయారు. అలాంటి భారమైన గురువులు కాకూడదు. మనము విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దాలి. ఈ అళికే, ముద్దనహళ్లి నందు చిన్న చిన్న పిల్లలంతా ఉంటున్నారు. వీరిని మరింత శ్రద్ధగా మనం చూచుకోవాలి. చిన్నమొక్క చక్కగా వస్తే చెట్టంతా చక్కగా ఉంటుంది. కానీ చిన్న మొక్క సొట్టపోతే చెట్టంతా సొట్టపోతుంది. వీరితో క్రమశిక్షణ సాధించాలి. మీలో చాలామందికి తెలుసు. పొట్లకాయ పిందె పుడుతుంది. ఇది పుడుతూనే చిన్న రాయి కడతాము. ఆ రాయి బరువువల్ల పొట్లకాయ చక్కగా పెరుగుతుంది. ఆ పొట్లకాయ పెద్దగా అయ్యేకొద్దీ రాయికూడా పెంచాలి. ఆవిధముగా రాయిని కట్టినప్పుడు సొట్ట పోకుండా చక్కగా వస్తుంది పొట్లకాయ. అది చక్కగా snake గానే కనిపిస్తుంది. చూడటానికి చాలా ఆనందము వేస్తుంది. చూడటానికి ఆనందము వేసినప్పుడు తినటానికి ఆనందము ఉండదా? సొట్టసొట్టగా ఉన్న పొట్లకాయ తెస్తే చూస్తేనే అసహ్యమైపోతుంది. చూడటానికే అసహ్యముగా ఉన్నప్పుడు తినటానికి అసహ్యము వేయదా? మొట్టమొదట look మంచిదిగా పెట్టుకోవాలి. దీనితో ప్రతి ఒక్కటి చక్కబడిపోతుంది. మనసు ఆనందము పొందుతుంది. మనసు యొక్క ఆనందము దేనిపై ఆధారపడి ఉంటున్నది? ఈ ప్రపంచ వస్తువులపై కాదు. ప్రపంచ విషయాలపై కాదు. ఇదంతా artificial. ఈనాడు మానవునకు విచారాలు రావటానికి ముఖ్యకారణము ఏమిటి? మానసికమైన చింతనలే. 90% మానవునికి రోగాలు రావటం సైకలాజికల్‌గానే. దానికే మాత్రము అవకాశము యివ్వకూడదు. Full heart తో నీవు అనుభవించాలి. Artificial life లోనే సైకలాజికల్ వస్తుంది. ఎవరు గొప్ప తెలివితేటలు గలవారని అహంకార పడుతుంటారో అన్ని సందేహాలు వారిలో పుట్టుకట్టుకొని ఉంటాయి. వానిలో ఉన్న సందేహాలు ఇంకొకరియందు ఉండనే ఉండవు. ఎక్కువ తెలివితేటలు

srisatyasaivachanamrutam

పెంచుకోవడం ప్రధానం కాదు మనకు. ఇతరులకు ఉపయోగపడే తెలివితేటలే పెంచుకోవాలి. అవసరమైన తెలివితేటలే పెంచుకోవాలి. నీకు ఆకలవుతున్నది. అంతా వడ్డించుకుంటే తినలేవు. నీవు ఎంత తినగలవో అంత వడ్డించుకో. Waste చేయటమెందుకు? అదేరీతిగా తగినంత తీసుకోవాలి. నీ తెలివితేటలు కొంత హద్దులో పెట్టుకోవాలి. మితిమీరిన తెలివితేటలు మతి చెరుపుతుంది. వాడు చాలా తెలివితేటలు గలవాడు మంచి మార్కులు తెచ్చుకుంటున్నాడు. 1st class వస్తున్నాది అనుకుంటారు. ఆ 1st class మార్కులు తెచ్చుకుంటున్నవానికి కాలి నుండి తలవరకూ సందేహాలే. వారిని నమ్మనేకూడదు మనం. ఆ తెలివితేటలు మనం నమ్ముతే మనం కూడా చెడిపోతాం. ఆ తెలివితేటలు ఎక్కడ ఉపయోగపెట్టాలి.పరోపకార సంబంధమైన విషయాలలో ఉపయోగపెట్టాలి. నీ తెలివితేటలు, మార్కులువస్తే అహంకారం పెరిగిపోతుంది. అహంకారం అధోపతనం. ఈ అహంకారమునకు అవకాశం యివ్వకూడదు. అన్నింటికంటె పెద్ద enemy ego. ఈ అహంకారము చేరినప్పుడు ఏ మంచి పని చేయలేరు. అహంకారము పూర్తిగా దూరం చేసుకోవాలి. అహంకారమునకు అవకాశమే యివ్వకూడదు. అహంకారము ఉంటే ఎవ్వరూ నిన్ను ప్రేమించరు. నీ తల్లి కూడా నిన్ను ప్రేమించదు. భార్యకూడా నిన్ను ప్రేమించదు. బిడ్డలు కూడా నిన్ను ప్రేమించరు. ఈ అహంకారము ఉండినంతవరకు ఎవరు ప్రేమించరు. ఎప్పుడు అహంకారము పోతుందో అప్పుడే నిన్ను అందరు ప్రేమిస్తారు. యిక్కడకు అందరు రావటానికి ఏమి కారణము? చక్కగా మీరు యోచన చేసుకోండి. ఏమి కారణం. వారి దేశములో లేని ఆనందం ఇక్కడ ఉంది కదా! వారి యింటిలో లేని ఆనందము యిక్కడ ఉంటేనే కదా వారు యిక్కడకు వస్తున్నారు. వారి దేశములో లేనిది, వారి యింటిలో లేనిది, వారి ఒంటిలో లేనిది ఏదో ఒకటి యిక్కడ ఉండటంవల్లనే వారు యింత ప్రయాసపడి ప్రయాణమై యిక్కడకు వస్తున్నారు. అది ఏది? అదియే ప్రేమ. ఈనాడు లోకములో సైంటిస్టులు పెరిగిపోయినారు. ఎన్నో వేలమైళ్ల దూరములో మాట్లాడుతుంటే యిక్కడ వినిపిస్తున్నది. యింత శబ్దము యిక్కడ రావటానికి ఏమి కారణము. అమెరికాలో TV లో మాట్లాడుతుంటే ఇండియాలో TV లో కనిపిస్తున్నాది. ఇన్ని వేలమైళ్ల దూరములో ఉన్న వ్యక్తి యిక్కడ కనిపించుటకు ఏమి

sri sathyasai vahini amrutam

కారణము? యిదంతా యంత్రాలవల్ల. అయితే యీ యంత్రాలు కనిపెడుతున్నారు గానీ అన్ని యంత్రాలు కనిపెట్టిన యంత్రము ఏదోఒకటి ఉండాలి. అది మనం తెలుసుకోవాలి. అన్నింటికంటే గొప్ప మిషను ఒకటి ఉంది. అన్నింటిని కనిపెట్టిన మిషను ఉంది. రిపేరు చేసే మిషను ఉంది. అన్నింటికంటే ఆశ్చర్యకరమైన మిషను ఒకటి ఉంటున్నాది. అదియే మన దేహము. ఆ రేడియో కనిపెట్టినది దేహమే. ఈ TV ని కనిపెట్టినది మన దేహమే. ఈ బాంబులు కనిపెట్టింది, కానీ యిన్ని మిషన్లు కనిపెట్టిన దేహాన్ని మనం అర్థం చేసుకోటం లేదు. కాబట్టి నీ దేహయంత్రాన్ని చక్కగా గుర్తించుకో. ఈ మిషను లోపల ఏమున్నది నీవు అర్థము చేసుకో. దీన్ని చక్కగా మొట్టమొదట పరిశోధన చేసుకో. సర్వము నీ దేహమునందే ఉన్నాది. ఇదే పెద్ద మిషను.

**చిత్రంబులు త్రైలోక్య ప**
**విత్రంబులు భవలతాల విత్రంబులు స**
**న్మిత్రంబులు మునిజన వన**
**చైత్రంబులు విష్ణుదేవు చారిత్రంబుల్**

లోపలనే ఉంటున్నాయి. ఈ యంత్రాన్ని తెలుసుకోలేక ఏమేమో యంత్రాలన్నీ తెలుసుకుంటున్నారు. ఆ యంత్రాల్ని తెలుసుకొని ప్రయోజనం లేదు. ఈ దేహమనే యంత్రాన్ని నీవు చక్కగా తెలుసుకో. ఈ దేహమేనుండి వచ్చే రేడియో నీవు చక్కగా follow చేయి. అదియే నీ conscience. ఆ conscience నుంచి వచ్చేదాన్ని నీవు చక్కగా follow చేయి. ఈ conscience మనలోనే ఉంటున్నది. ఈ TV మనలోనే ఉంటున్నాది. అన్నీ మనలోనే ఉంటున్నాయి. మొట్టమొదట నీలో ఉన్నదాన్ని నీవు చూచుకో. దీనినే వేదాంత మందు తనను తాను తెలుసుకోమని కోరాడు. **నిన్ను నీవు తెలుసుకుంటే సర్వము తెలిసిన వాడౌతావు.** నిన్ను నీవు తెలుసుకొనక ప్రపంచమంతా తెలుసుకున్నా ప్రయోజనం లేదు.

**దేహమే గొప్ప యంత్రము**

విద్యార్థులారా! అధ్యాపకులారా!

ప్రతి ఒక్కటి మన దేహమునందే ఉంటున్నది. ఈ దేహము కంటే మించిన గొప్ప

sri sathyasaivachanamrutam

యంత్రము మరొకటి లేదు ఎక్కడా. లోకములో ఎన్ని యంత్రాలున్నాయో అన్ని యంత్రములు దేహముచేత ఏర్పడినవే. ఆ మిషనులో ఉన్న మెకానిజమే మననించి పోయినదే. లోకములో అన్నింటిని కెమేరాలో photo తీస్తున్నారు. కానీ ఎవరైనా మనస్సును కెమేరాతో ఫొటోతీసేవాడు కనిపిస్తున్నాడా? ఎవరు తీయలేరు. మన మైండును మన బుద్ధి అనే కెమెరాతో తీయవచ్చును. అది గూడా మనలోనే ఉంటున్నాది. మనయందే ఉండినవి మనం తెలుసుకోలేక పోతున్నాము.

ప్రేమ స్వరూపులారా! మనయందున్న ప్రేమ యిట్టిది అట్టిది అని చెప్పటానికి వీలుకాదు. ఈ ప్రేమ ఎంత వర్ణించినా వీలుకాదు. ఆ వర్ణించటం బాహ్యంగా చాలదు. అలాంటి ప్రేమతత్వాన్ని మనం పెట్టుకొని ఎక్కడో లోకతత్వం కోసం మనం విచారం చేస్తున్నాం. లోకతత్వమే మనకొద్దు. లోకం అస్థిరం.

**అస్థిరం జీవనంలోకే**
**అస్థిరం యవ్వనం ధనం**
**అస్థిరం దారా పుత్రాది**
**సత్యంకీర్తి ద్వయం స్థిరం.**

**ఆనందము నీయందే వెతుకు**

సత్యము, కీర్తి ఈ రెండింటిని మనం పెట్టుకోవాలి. ఆవిధంగా మనం జీవించినప్పుడే మనం ఎంతైనా ఆదర్శముననుసరించిన వారౌతాము. ఎలాంటి పరిస్థితియందైనా దైవచింతన మాత్రం మరువకూడదు. దైవాన్ని మరువవద్దు. లోకాన్ని నమ్మవద్దు. మరణానికి భయపడవద్దు. ఈ మూడింటిని మనం చక్కగా తెలుసుకోవాలి. ఎంత కాలం బ్రతికినా చావు తప్పునది కాదు కదా. ఎప్పుడో ఒకతూరి పోతుంది. దీనికోసం మనం భయపడకూడదు మరణం సత్యం. మనము లోకాన్ని ఏమాత్రం ఆశించకూడదు. కానీ మన హృదయతత్వం, ప్రేమను మరువకూడదు. ఆ ప్రేమను ఒక్కదాన్ని మనం తీసకుంటే ఏదైనా సాధించవచ్చు. ఈవిధమైన భావములతో విద్యార్థులు అభివృద్ధిలోకి వచ్చినప్పుడు ఎంతైనా సంతోషమును అనుభవిస్తారు. మీరంతా శాంతి జీవితాన్ని కోరుతున్నారు. అందరు ఆనంద జీవితాన్ని

srisathyasai vahini amrutam

కోరుతున్నారు. ఏ పనిచేసినా దానిలో ఆనందము కావాలని కోరుతున్నారు. ఈ ఆనందము బయట లేదు. చక్కగా గుర్తించుకోండి. మనయందే ఉన్నది ఆనందము. మనయందున్న ఆనందము మనం ఎక్కడో వెతకటానికి ప్రయత్నం చేయటం వెర్రితనం. నీయందే వెతుకు. నీయందే పెద్ద ఆనందం చిక్కుతున్నది. అందువలనే భగవంతుడు నిత్యానందస్వరూపుడు. అద్వైతానంద స్వరూపుడు. ఈ మానవత్వములో నిత్యానందమనేది ఉంది. విద్యార్థి జీవితము చాలా long life. సమాజమనే train లో మీరు ప్రయాణమైపోతున్నారు. పెద్ద పెద్ద వారందరు next station, next station లో దిగిపోతున్నారు. Young boys ది long journey యింకా దూరం పోతున్నారు. ట్రైను journey లో అనుకూలాలు, అనానుకూలాలు మీరే అనుభవిస్తారు. సమాజమును మంచి సమాజముగా అభివృద్ధిపరచుకోండి. ఆ సమాజమును పరిశుద్ధమైనదిగా తీసుకోండి. ఎందుకంటే మీరు దానిలోనే ఉండి నివసిస్తున్నారు. దానిలోనే ప్రయాణం చేస్తున్నారు. కాబట్టి దాన్ని మనం పరిశుద్ధం చేసుకోవాలి. అప్పుడు ఎంతదూరమైనా నీవు ప్రయాణం చేయవచ్చు. పెద్దవారిని చేయ మనటానికి వీలులేదు. దేహానికి వయస్సు అయిపోయింది. ఏ next station లేక రెండవ station లోనో దిగిపోతుంటారు వారు. వారికి ఏ ట్రైను ఏమైతే వారికేమి? ఈనాడు యోచన చేయవలసింది యువకులే. ఈ ట్రైను చక్కగా ప్రయాణం చేయాలి. Comfort ఎక్కువ చూచుకోవాలి. ట్రైను పరిశుద్ధపరచాలి. ఈ విధమైన ఆశలు పిల్లలందే అభివృద్ధి కావాలి. విద్యార్థులది long journey. Long life. Healthy life. Peaceful life. ఈ happy, peace ఎక్కడ నుండి వస్తుంది? ఒక దైవమునుండి మాత్రమే వస్తుంది. కనుక దైవమును ఏనాడు ఏ సమయమందు మరవకూడదు. నీకు ఏ కొరత ఉండదు. దైవమును నమ్మిన వానికి ఏ కొరత ఉండదు. ఆ faith స్థిరమైనదిగా లేక bumps, jumps గా ఉంటే అవస్థలకు గురౌతాడు. Slow and steady wins the race. ఏ race? not horse race, life race. దీనిలో ఎంతో మనం success అవుతాం. విద్యార్థులారా, అధ్యాపకులారా! రేపటి దినము విద్యార్థులకు, అధ్యాపకులకు ప్రత్యేక సమావేశము ఏర్పాటుచేసి వారితో ప్రత్యేకముగా మాట్లాడుతాను. ముద్దనహళ్లి విద్యార్థులతో, అధ్యాపకులతో ప్రత్యేకంగా మాట్లాడాలని ఆశిస్తున్నాను. పిల్లలు కూడా మాట్లాడాలని ఆశిస్తున్నారు. రేపంతా వారికే అవకాశం

యిస్తాను. ఇక్కడ నుండి చక్కగా ఆనందమైన హృదయంతో యీనాడు అనేక రకములైనవారు చేరటంచేత ప్రత్యేక సంస్థకు ప్రత్యేక ఆదర్శము యివ్వటానికి వీలు కాకుండా ఉంటున్నాది. ఈ ప్రత్యేక టీచర్సుకు ప్రత్యేకంగానే యిస్తాను. విద్యార్థులకు యిస్తాను. ఆ వయస్సుకు, ఆ పనికి, ఆ కర్తవ్యానికి బాధ్యతను తగిన answers అంతా అందిస్తాను. రాత్రికి వారి కార్యక్రమాలు ఉంటున్నాయి కనుక దానికి కూడా అవకాశము యివ్వాలి. అందరు కూడనూ, ఎప్పుడు కూడా భగవచ్చింతన, భగవన్నామము మానకుండా ప్రేమతో స్మరించండి.

**(తేదీ 10-09-1998న  భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్యోపన్యాసము)**

sri sathyasai vachanamrutam